శరన్నవరాత్రుల ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

ఇల్లెందు, అక్టోబర్ 22 : తొమ్మిది రోజుల పాటు జరిగే దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియానాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఆది వారం పట్టణంలోని 14 నెంబర్ బస్తీలో కొలువుదీరిన దుర్గాదేవి మండపంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియానాయక్ మాట్లాడుతూ.. దుర్గాదేవీ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాష, కౌన్సిలర్లు కొక్కు నాగేశ్వరరావు, సందా బిందు, రజిత, స్వాతి, సీనియర్ నాయకులు బర్మావత్ లాల్‌సింగ్, రవి, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియానాయక్

బతుకమ్మ పండుగకు పూలు పంపిణీ

టేకులపల్లి, అక్టోబర్ 22 : మండలంలోని ప్రేగళ్లపాడు పంచాయతీ పరిధిలోని తూర్పుగూడెం, తండా, పడమటి గుంపు, దుబ్బతండా, తేలుగురు, రోడ్డు గుంపు గ్రామాలలో మహిళలు బతుకమ్మలను పేర్చేం దుకు బీఆర్ఎస్ ప్రచార కార్యదర్శి జాటోత్ నరేశ్ ఆదివారం పూలు పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మను మహిళలు సంతోషంగా జరుపు కోవాలని పూలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

పూలు పంపిణీ చేస్తున్న నరేష్‌నాయక్

ఘనంగా కొమురం భీమ్ జయంతి

దమ్మపేట, అక్టోబర్ 22 : మండల కేంద్రంలోని కొమురం భీమ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆది వారం జీఎస్ఎస్ ఆధ్వర్యంలో భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆదివాసీ నాయకులు మాట్లాడారు. కొమురం భీమ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. 1901లో ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 22వ తేదీన చిన్ను, సోంబాయి దంపతులకు జన్మించారని తెలిపారు. నీరు, అడివి, నేల (జల్,జంగిల్, జమీన్) ఆదివాసీలకు చెందాలని నిజాం నియంతృత్వ పరిపాలనకు పాశవిక దుచ్చ ర్యలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ప్రాణాలు కోల్పోయిన యోధుడు భీమ్ అన్నారు. ఆదివాసీ లకు స్వయం రాజ్యాధికారం ఉద్యమాలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో వాడే వీరస్వామి, ఆరేం ప్రశాంత్, తంబల్లా రవి, వాసం వెంకటేశ్వరరావు, సోయం రామూర్తి, కాం బొజ్జి, సోయం ఉమామహేశ్వరరావు, వాడే నాగబాబు పాల్గొన్నారు.

కొమురంభీమ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకులు

ఘనంగా బతుకమ్మ సంబురాలు

రాధాకృష్ణ ఆలయంలో బతుకమ్మ సంబురాలు

పాల్వంచ రూరల్, అక్టోబర్ 22 : మండలం, పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఘనంగా బతుకమ్మ సంబురాలు జరిగాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి కూడళ్లలో ఆడిపాటలు పాడారు. పట్టణంలోని రాధాకృష్ణ దేవాలయం, జగన్నాధపురం, నాగారం, యానంబైలు, సూరారం తదితర ప్రాంతాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.

సింగపూర్‌లో బతుకమ్మ సంబురాలు

పాల్గొన్న జిల్లా మహిళలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 22 : తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ ఆధ్వర్యంలో నిర్వ హించిన బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఈ వేడు కల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చెందిన తెలంగాణ మహిళలు పాల్గొని సందడి చేశారు. ఆటపాటలతో వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి ఖండాంతరాలు దాటిపో యింది. మనదగ్గరే కాకుండా ఇతర దేశాల్లో కూడా మన సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పు న్నారు. కొత్తగూడేనికి చెందిన ఓలం నాగాంబిక ద్వితీయ బహుమతి అందుకున్నారు.

సింగపూర్‌లో జరిగిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న జిల్లా మహిళలు

జమ్మిచెట్టు వద్ద ద్వితీయ బహుమతిని అందుకున్న ఓలం నాగాంబిక

నేడు టేకులపల్లిలో ఎమ్మెల్యే హరిప్రియ ఎన్నికల ప్రచారం

టేకులపల్లి, అక్టోబర్ 22 : మండలం లోని దాస్‌తండా సోమవారం ప్రారం భించే ఎన్నికల ప్రచార శంఖారావానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హాజరుకా నున్నట్లు ఇల్లెందు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్ తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లా డుతూ.. టేకులపల్లి మండలం దాస్ తండా పంచాయతీ నుంచ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నామని, మండల నాయకులు, కార్యకర్తలు, అభి మానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆమె కోరారు.

నాటు సారా స్వాధీనం

నిందితుడితో ఎస్సై రంజిత్‌కుమార్, సిబ్బంది

టేకులపల్లి, అక్టో బర్ 22 : సారా తయారు చేస్తు న్నట్లు విశ్వాస నీయ సమా చారం మేరకు తనిఖీ చేయగా నాటు సారా పట్టుబడినట్లు బోడు ఎస్సై రంజిత్‌కుమార్ తెలిపారు. ఆది వారం ఉదయం వాహన తనిఖీ చేస్తున్న క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు కొప్పురాయి పంచాయతీ పరిధి కొత్తూరులో నాలి నరసింహ ఇంట్లో, అతడి ఇంటి ఎదురుగా ఉన్న పొలంలో తనిఖీ చేయగా వండిన నాటు సారా 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని పోలీసులు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలో ఎస్సై రంజిత్ కుమార్, దేవ్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నిందితుడితో ఎస్సై రంజిత్‌కుమార్, సిబ్బంది

టేకులపల్లి, అక్టోబర్ 22 : మండలంలోని దాస్‌తండాలో నిరుపేద కుటుంబా నికి చెందిన వాంకుడోత్ మంగ్యా ఆదివారం మృతిచెందాడు. మృతుడి దహన సంస్కారాలు చేసే స్థితిలో ఆ కుటుంబం ఉండడంతో విషయం తెలుసుకున్న గ్రామ ఉద్యోగులు భూక్య రవి, బోడ గన్నానాయక్ ఆర్థికసాయం అందజేశారు. వారితో పాటూ రూప్‌సింగ్, చిన్నా, మంగీలాల్, గుగులోత్ మోతీలాల్, బానోత్ నాగు, చందర్‌సింగ్, రమేశ్ ఉన్నారు. వారిని గ్రామస్తులు అభినందించారు.

లారీ బోల్తా : డ్రైవర్ మృతి

చండ్రుగొండ, అక్టోబర్ 22 : ప్రమాదవశాత్తు లారీ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందిన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. విజయవాడ నుంచి రేకులలోడ్‌తో వస్తున్న లారీ ఆది వారం తెల్లవారుజామున దామరచర్ల మూలమలుపు వద్ద ప్రమాదశాత్తు జాతీయ రహదారి ప్రక్కన విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి బోల్తాకొట్టింది. ఈ ప్రమా దంలో లారీ డ్రైవర్ ఔరంగబాదు రాము(44) అక్కడికక్కడే మృతిచెందాడు. విద్యుత్ స్థంభం విరిగి లారీకి మంటలు అంటుకొని కాలిపోతుండడంతో ఎస్సై మాచినేని రవి అక్కడికి చేరుకొని, కొత్తగూడెం ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందిం చారు. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసు కువచ్చారు. తీవ్రగాయాలైన లారీ క్లీనర్‌ను కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తర లించారు. లారీ డ్రైవర్ మృతిపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపాడు.